క్లుప్తంగా

దుస్తులు, ఆహారం వితరణ



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చంటి, రఘురామ్, రత్నరాజు తదితరులు

కడియం: మండలంలోని మాధవరాయుడు పాలెం పంచాయతీ పరిధిలోని ఇమ్మాని యేలు కుష్టువ్యాధి గ్రస్తుల సంరక్షణ కేంద్రం లో మంగళవారం వంద మందికి దామిరెడ్డిప ల్లి గ్రామానికి చెందిన క్రైస్తవ సేవకులు రెవ. డా. దేవరపల్లి రత్నరాజు దుస్తులు, ఆహా రాన్ని అందజేశారు. సర్పంచ్ అన్నందేవుల చంటి, టీడీపీ మండల అధ్యక్షుడు వెలుగుబం టి రఘురామ్ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు వై.చార్లెస్‌పాల్(షమ్మి), పాస్టర్ విక్టర్‌పాల్, ధనుంజయ్, డా.రత్నరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కులమతాలు అహేతుకం

కడియం: కులమతాలు అహేతుకమని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కమిటీ రాజమహేంద్రవరం అధ్యక్షుడు శేఖర్‌బాబు అన్నారు. త్రైత సిద్ధాంత భగ వద్గీతపై మండలంలోని మాధవరాయుడుపా లెంలో మంగళవారం ఆయన ఆధ్వర్యంలో సంఘ సభ్యులు లక్ష్మీనారాయణ, మూర్తి, విజయ్ తదితరులు అవగాహన కల్పించారు. జ్ఞాన గ్రంథం ప్రకారం కులాలు అహేతుకమ ని, మతాలు నిషిద్ధమన్నారు.

మూడు కిలోల గంజాయి స్వాధీనం

ముగ్గురి అరెస్ట్

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): రాజ మహేంద్రవరం సుబ్బాయమ్మ ఘాట్ సమీపంలోని రైతు బజార్ వద్ద పోలీసులు మంగళవారం మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రైతు బజార్ సమీపంలోని పామాయిల్ తోటలో ముగ్గురు వ్యక్తుల వద్ద గంజాయి ఉందని పోలీసులకు సమాచారం అందింది. దీంతో టూటౌన్ ఎస్సై శ్యాంసుందర్, అర్బన్ డిప్యూటీ తహ సీల్దార్, పోలీసు సిబ్బందితో ఆ ప్రాంతంలో దాడి చేశారు. వీరిని చూసి పారిపోతున్న ముగ్గురిని పట్టుకున్నారు. ఆల్కాట్‌గార్డెన్స్ కొత్తపల్లివారి వీధికి చెందిన కోనాల స్వరూప్ కుమార్, అదే ప్రాంతంలోని తూమువారి వీధికి చెందిన బచ్చు డేవిడ్‌రాజు, రాజవోలు కోనేరుపేటకు చెందిన దూది లీలా త్రినేష్‌గా పోలీసులు గుర్తించారు. వారి వద్ద నుంచి మూడు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయిని పాడేరు నుంచి కొనుగోలు చేశామని, దానిని సేవించేందుకు తీసుకొచ్చామని నిందితులు తెలిపారు. మిగి లిన గంజాయిని పొట్లాలుగా కట్టి విక్రయిం చాలని అనుకున్నట్టు చెప్పారు. పోలీసులు కేసు నమోదు చేసి, నిందితులను కోర్టులో హాజరుపర్చారు. న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించిడంతో, నిందితులను సెంట్రల్ జైలుకు తరలించారు.

సినిమాలు

శ్యామల : థగ్ లైఫ్
సూర్య మినీ : ఫైనల్ డెస్టినేషన్, మిషన్ ఇంపాజిబుల్
సూర్య ప్యాలెస్ : థగ్‌లైఫ్
స్వామి : శ్రీశ్రీశ్రీ రాజావారు
శివజ్యోతి : బద్మాషులు, ఢీ
అనుశ్రీ : గ్లాంబర్స్
రాజా : భైరవం
ఊర్వశి : థగ్ లైఫ్
మేనక : పాడేరు 12వ మైలు, మిషన్ 007
రంభ : ఫైనల్ డెస్టినేషన్
అప్సర : సింగిల్
అశోక : భైరవం

నామవరం
పీఎస్ మహల్ : థగ్ లైఫ్

ధవళేశ్వరం
మురళీకృష్ణ : థగ్ లైఫ్

కడియం
వెంకటసూర్య : థగ్ లైఫ్

చిన్నన్నా.. అన్నన్నా..!

- ఆయన ఇలాకాలో నిబంధనలు బేఖాతరు
- ఇసుక దోపిడీకి బార్లా తెరిచిన గేట్లు
- రేయింబవళ్లు యథేచ్ఛగా కొల్లగొడుతున్న వైనం

రాజమహేంద్రవరం రూరల్: కూటమి ప్రభుత్వంలో దోపిడీకి సరికొత్త పుంతలు తొక్కుతున్నారు. స్వయంగా ప్రజాప్రతినిధులే దోపిడీలో కీలక పాత్ర పోషిస్తుండడంతో అధికారులూ నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా ఇసుక దోపిడీ విషయంలో ఎప్పటికప్పుడు సరికొత్తదారులు వెతు కుతున్నారు. పర్యావరణ నిబంధనల పేరుతో పలుచోట్ల ఇసుక తవ్వకాలను నిలిపివేశారు. ఈ మేరకు ఒకటో తేదీ నుంచి ఇసుక తవ్వకాలు నిలిపివే యాల్సిందిగా జీవో జారీ అయింది. అయితే.. చిన్నన్న ఇలాకా అయిన రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలోని కాతేరు, ధవళేశ్వరం గాయత్రి ర్యాంపు, వేమగిరి ర్యాంపుల్లో మాత్రం ఇసుక అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతు న్నాయి. లబ్ధిదారులు స్వయంగా తవ్వుకుని తీసుకె ళ్తున్నారంటూ ఈ దోపిడీని ప్రజలపై రుద్దుతున్నారు. వాస్తవానికి ఆయా ర్యాంపుల్లో కూటమి నాయకులే



రాత్రివేళ ఇసుక రవాణా చేస్తున్న లారీ

స్వయంగా ఇసుకను తవ్వి అమ్ముకుంటున్నారు. ఇం దుకు ట్రాక్టరుకు రూ.600 వరకు వసూలు చేస్తున్నారని ప్రజలే చెబుతున్నారు.

నిబంధనలు వర్తించవా?

ప్రజలే ఉచితంగా తవ్వుకుని తీసుకువెళ్తున్నారని చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నం గా ఉంది. వసూలు చేస్తున్న రూ.600ల్లోనే జట్టు కూలీలకు రూ.250 నుంచి రూ.300 మాత్రమే అందు తున్నాయి. మిగిలిన మొత్తాన్ని స్థానికంగా ఉండే కూటమి నాయకులు, నియోజకవర్గంలో చిన్నన్నగా



గాయత్రి ఇసుక ర్యాంపులో లోడింగ్ చేస్తున్న మెషీన్

అభిమానంతో పిలుచుకునే ప్రజాప్రతినిధికి నేరుగా చేరుతున్నట్లు జనాలు బాహాటంగానే చెప్పుకొంటు న్నారు. ఈ మూడు ర్యాంపులకు పర్యావరణ నిబంధ నలు పాటించకపోగా, ఒక్కో ర్యాంపు నుంచి వెయ్యికి పైగా వాహనాల ద్వారా ఇసుక రవాణా యథేచ్ఛగా సాగిపోతోంది. వీటిపై రెవెన్యూ, మైన్స్ యంత్రాం గం కనీస దృష్టి పెట్టడం లేదు. నదీగర్భంలో నిర్ణీత



ధవళేశ్వరం గాయత్రి ర్యాంపులో యథేచ్ఛగా జరుగుతున్న ఇసుక తవ్వకాలు

పరిమాణంలో తవ్వు తున్నారా, లేదా ఆయా శాఖల వద్ద ఎటువంటి సమాచారం లభించడం లేదంటే పరి స్థితి ఎలా ఉందో అవగతమవుతుంది. కూటమి నాయకులకు ఆదాయం బాగున్న కారణంగానే ఈ మూడు ర్యాంపుల వైపు అధికార యంత్రాంగం కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజలు ఉచితంగా తవ్వుకుని తీసుకుని వెళ్లే ర్యాం పులు అంటూ మైన్స్ అధికారులు స్వయంగా కూట మి నేతల దోపిడీకి వంతపాడుతున్నారు. చిన్నన్న గారి స్వీయ పర్యవేక్షణలో ఇసుకను అక్రమంగా తర లించేస్తున్నప్పటికీ, ఎటువంటి నిబంధనలు అడ్డురా కపోవడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది.

ఫిర్యాదులు అందినా..

కాటన్ బ్యారేజీకి అతిసమీపంలోనే ధవళేశ్వరం గాయత్రి ర్యాంపులో ఇసుక తవ్వకాలు జరుగు తున్నాయని పలు ఆధారాలతో సహా స్వయం గా జిల్లా కలెక్టర్‌కు ఇటీవల ఫిర్యాదు అందింది. అయినప్పటికీ ఆ ఫిర్యాదుపై ఎటువంటి చర్య లు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తా విస్తోంది. ఎదుటి వారికి నీతులు చెప్పే చిన్నన్న ఇలా బహిరంగ దోపిడీకి తెరలేపడం నియోజక వర్గ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

80 మంది పోలీసు సిబ్బంది బదిలీ



పోలీసు సిబ్బందికి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ఎస్పీ నరసింహ కిషోర్

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): జిల్లావ్యా ప్తంగా 80 మంది పోలీసు సిబ్బందిని ఎస్పీ డి.నర సింహ కిషోర్ బదిలీ చేశారు. ఏఎస్సై, హెడ్ కాని స్టేబుల్స్, కానిస్టేబుళ్ల బదిలీలకు సంబంధించిన కౌన్సెలింగ్‌ను మంగళవారం ఆయన పారదర్శకం గా నిర్వహించారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఒకే పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదేళ్లు, అంతకన్నా ఎక్కువ సర్వీస్ పూర్తి చేసుకున్న వారందరినీ బదిలీ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్‌బీఎం మురళీకృష్ణ, ఎస్‌బీ డీఎస్పీ బి.రామకృష్ణ, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ అనసూరి శ్రీనివాసరావు, డీసీఆర్‌బీ ఇన్ స్పెక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల హామీలను నెరవేర్చాలి

ఏపీఈడబ్ల్యూటీయూ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

సీటీఆర్ఐ: ఎన్నికల మేనిఫెస్టోలో భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఏపీ ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ (ఏపీఈడబ్ల్యూటీయూ) ప్రధాన కార్య దర్శి బొజ్జ రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళ వారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పిఠాపురంలో ఎలక్ట్రికల్ వర్కర్లకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సెఫ్టీ కిట్లను అందించారని చెప్పారు. ఒక్క పిఠాపురం లోనే కాకుండా రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికు లందరికీ ఈ సెఫ్టీ కిట్లను అందిస్తే బాగుంటుంద న్నారు. రాష్ట్రంలో ఎలక్ట్రికల్ వర్కర్లు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో పనిచేస్తున్నారని, వారికి ఈ సెఫ్టీ కిట్లు అవసరమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వంద రోజుల్లో భవన నిర్మాణ కార్మికులకు మేలు చేస్తామని సీఎం చంద్ర బాబు హామీ ఇచ్చారని, ఇప్పటికీ ఏడాది గడిచినా



సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ తదితరులు

భవన నిర్మాణ కార్మికులకు ఒరిగిందేమీ లేదన్నారు. భవన నిర్మాణ కార్మికులు 40 వేల మంది క్లెయిమ్స్ నిలిచిపోయి ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు ఒక్క క్లైమ్ కూడా విడుదల కాలేదన్నారు. కార్మికులకు మ్యారేజ్, డెలివరీ, సహజ మరణం, యాక్సిడెంట్ క్లైమ్స్ ఇప్పటి వరకు అందించలే దన్నారు. కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అసెంబ్లీలో తీర్మానాలు చేసినా.. వాటిని విస్మరించా రన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి శ్రీని వాస్, గౌరవ సలహాదారుడు బోరా వెంకట గోపాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నీటి తీరువా రద్దు చేయాలి

వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సతీష్‌చంద్ర స్టాలిన్



కడియం: మోటార్లపై సాగు చేసే రైతుల నుం చి నీటితీరువా వసూలు చేయడం దారుణమని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు, జేగురు పాడు సర్పంచ్ యాదల సతీష్‌చంద్రస్టాలిన్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ, మూడేళ్ల పన్నును కూటమి ప్రభుత్వం ఇప్పుడు ముక్కుపిండి వసూలు చేస్తుం డడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎకరాకు రెం డు పంటలకు రూ.350 చెల్లించాలని రెవెన్యూ సిబ్బంది చెబుతున్నారన్నారు. వినియోగదారులకు సక్రమమైన సేవలు అందించినప్పుడే పన్నులు వసూలు చేయాలన్నారు. రైతులకు ఏ విధమైన నీటి సదుపాయాలు కల్పించకుండా, నీటి తీరు వాను వసూలు చేయడం దారుణమన్నారు. దీనిపై న్యాయస్థానంలో పోరాడేందుకు సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో పన్ను మొత్తం రూ.1,050 ఇప్పుడు చెల్లించాలని చెప్పడం పై రైతుల్లో తీవ్ర అభ్యంతరం వ్యక్తమవుతోంద న్నారు. మండలంలోని రైతుల నుంచి నీటితీరు వాను ఇలా వసూలు చేస్తున్నారన్నారు. మండలం లో కాలువలు, బోదెలు పూడుకుపోయి రైతులకు ఏ విధంగా ఉపయోగపడడం లేదన్నారు. రైతులు స్వయంగా తమ భూముల్లో మోటార్లు వేసుకుని సాగు చేసుకుంటున్నారన్నారు. ఇందుకోసం విద్యుత్ చార్జీలు కూడా చెల్లిస్తున్నారన్నారు. 3,546 విద్యుత్ మోటార్లు, సోలార్ మోటార్లు, ఇంజిన్ల ద్వారా తమ సొంత భూముల్లో భూగర్భ జలాలను వినియోగించుకుని రైతులు పంటలు పండించుకుం టున్నారన్నారు. ప్రభుత్వం మాత్రం నీటితీరువాను వసూలు చేయడం ఏ విధంగా సమంజమన్నారు. అనేక ఇబ్బందులు పడుతున్న రైతులను ఇలా పన్నుల రూపంలో వేధించడం దారుణమన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి బోరు కింద వ్యవ సాయం చేస్తున్న రైతులకు నీటి తీరువాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళిక

కమిషనర్ కేతన్ గార్గ్

కడియం/రాజమహేంద్రవరం సిటీ: వేమగిరి పం చాయతీ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులను నిర్దే శిత గడువులోగా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అధికారులను స్పెషల్ ఆఫీసర్, రాజమండ్రి నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. మంగళవారం వేమగిరి గట్టులో చేపట్టవలసిన అభివృద్ధి పనులను పంచాయతీ ప్రతి పాదించగా, క్షేత్ర స్థాయిలో పర్యటించి ఆయా పను లను కేతన్ గార్గ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగు ణంగా అభివృద్ధి ప్రణాళికలకు రూపకల్పన చేయా లన్నారు. రోడ్లు, డ్రైన్ల నిర్మాణాల సమయంలో సర్వే తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. మార్జిన్లు నిర్ణ యించాక రహదారులను డ్రైన్ టు డ్రైన్ నిర్మించాల న్నారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా ఎక్కడా వర్షపు నీరు నిలిచిపోకుండా డ్రైన్ల నిర్మించాలని ఆదేశిం చారు. కాలువల లెవల్ సరిగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. మురుగు నీరు, వర్షపు నీరు ఎక్కడా నిలిచే పరిస్థితి ఉండరాదని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు సంబంధించి నాణ్యతా ప్రమా



పనులపై సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ కేతన్ గార్గ్

ణాల పరీక్షలు ఎప్పటికప్పుడు తప్పనిసరిగా నిర్వ హించాలన్నారు. పనులు జరిగే సమయంలో వాహ నాల రాకపోకలకు ఎటువంటి అసౌకర్యం కలగకుం డా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రజల అవ సరాల మేరకు అవసరమైన విద్యుత్తు లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు, ఇతర సౌకర్యాలను ప్రతిపాదిస్తే, వాటిని కూడా పరిశీలించి చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. శానిటేషన్ విషయంలో రాజీ పడవద్దని, ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించాలను ఆదేశించారు. అనంతరం కోలమూరులో పర్యటించి, తాగునీటి పైపులైన్ పనులను పర్యవేక్షించారు. పారిశుధ్య నిర్వ హణపై స్థానికులను ఆరా తీశారు. ఏ విధమైన సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే, వెంటనే పరి ష్కరిస్తానని తెలిపారు. ఆయన వెంట వేమగిరి పం చాయతీ సెక్రటరీ రూప్‌చంద్, కోలమూరు పం చాయతీ సెక్రటరీ శ్రీనివాస్, ఇతర సిబ్బంది ఉన్నారు.

హోంగార్డు కుటుంబాలకు చేయూత

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): ఉద్యోగ విర మణ చేసిన హోంగార్డు కుటుంబాలకు చేయూతగా రూ.3.15 లక్షలను ఎస్పీ డి.నరసింహ కిషోర్ మంగళ వారం అందజేశారు. జిల్లా పోలీసు శాఖలోని హోం గార్డులుగా పనిచేసి పదవీ విరమణ చేసిన భాస్కర రావుకు రూ.1.56 లక్షలు, జయలలితకు రూ.1.59 లక్షల చెక్కులను ఎస్పీ అందించారు. హెూంగార్డు సిబ్బంది ఒక్క రోజు డ్యూటీ అలవెన్సులో ఈ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖలో పని చేస్తూ ప్రమాద వశాత్తు, అనారోగ్యంతో మరణించినా, ఉద్యోగ విర మణ చేసిన హెూంగార్డు కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు హోంగార్డులు స్వచ్ఛందంగా ఒక రోజు డ్యూటీ అలవెన్సు మొత్తాన్ని వారి కుటుంబా లకు అందించడం అభినందనీయమన్నారు. ఇటువం



హోంగార్డు కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎస్పీ

టి చర్యలతో పోలీసు ఉద్యోగుల్లో ఐక్యత పెరగడంతో పాటు, వారి కుటుంబాలకు అండగా ఉన్నామన్న భరోసా లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అడి షనల్ ఎస్పీ ఎల్.చెంచురెడ్డి, హోంగార్డ్స్ డీఎస్పీ కేఎస్ ఎస్ శ్రీనివాస్, హోంగార్డ్స్ ఆర్ఐ పీపీ వెంకటఅ ప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ అంతరాయం

రాజమహేంద్రవరం సిటీ: అత్యవసర విద్యుత్ మరమ్మతుల కోసం గురువారం నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంత రాయం ఏర్పడుతుందని ఏపీఈపీడీసీఎల్ రాజమహేంద్రవరం ఈఈ నక్కపల్లి శామ్యూల్ మంగళవారం తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అంతరాయం ఉంటుందన్నారు. కాతేరు గ్రామంలోని దాసరినగర్, పం చాయతీ ప్రాంతం, సుబ్బారావుపేట, దేవాం గుల వీధి, సీటీఆర్ఐ రోడ్, జీఎస్ఆర్ లైన్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే చికిత్స సులభం

రాజమహేంద్రవరం రూరల్: శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో మెదడు ఒకటని, దీనికి సంబంధించిన వ్యాధులను ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే చికిత్స సుల భమని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ బలభద్ర వెంకటరాజు అన్నారు. అత్యవసర సమయంలో ప్రాథమికంగా వైద్య సేవలందించే పీఎంపీలు వ్యాధు లను గుర్తించడంలోను, ప్రాథమిక వైద్యం అందించ డంలోను అవగాహన ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. మంగళవారం హుకుంపేటలో కమ్యూనిటీ పారామెడిక్స్–ప్రైమరీ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) రాజమం డ్రి శాఖ ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు జరిగింది. సంఘ మండల అధ్యక్షుడు రహ మాన్‌ఖాన్ అధ్యక్షత వహించారు. రాజు న్యూరో మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ అధినేత, న్యూరాలజిస్ట్ డాక్టర్ బలభద్ర వెంకటరాజు మాట్లాడుతూ, బ్రెయిన్ స్ట్రోక్‌లో తొలి మూడు గంటల సమయమైన గోల్డెన్ హవర్‌లో చికిత్స అందిస్తే పక్షవాతం బారిన పడకుం



వైద్యులను సత్కరిస్తున్న సంఘ సభ్యులు

డా కాపాడవచ్చన్నారు. అలాగే ఆటో ఇమ్యునో డిజా ర్డర్స్‌లో వచ్చే నరాల సంబంధిత రుగ్మతలను వివరిం చారు.గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ బలభద్ర రఘువీర్ మాట్లాడుతూ జీర్ణకోశ వ్యాధులు, జీర్ణకోశ వ్యాధుల్లో నూతన వైద్య విధానాలు, కాలేయ వ్యాధు లను వివరించారు. కార్డియోలజిస్ట్ డాక్టర్ ఎస్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, నేటి కాలంలో యువత గుం డె సంబంధిత రుగ్మతలకు గురవ్వడానికి వ్యాయామం లేకపోవడం, ఆహారపు అలవాట్లే కార ణమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తోరాటీ ప్రభాకరరావు, జిల్లా అధ్యక్షులు బళ్లా శ్రీనివాసరావు, ప్రతినిధులు పి.దేవానందం, మట్టా రమేష్, కేఎస్ఎ స్ఎన్ రెడ్డి, ఎ.సురేష్‌బాబు, కె.లక్ష్మీనారాయణ తదిత రులు పాల్గొన్నారు.

యోగాతో శరీరాకృతిలో మార్పు

జేసీ చిన్నరాముడు

సీటీఆర్ఐ(రాజమహేంద్రవరం): యోగా వల్ల శరీరా కృతిని మార్చుకోవచ్చని జేసీ చిన్నరాముడు అన్నారు. మంగళవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించిన 16వ రోజు యోగాంధ్ర కార్యక్రమం లో ఉపాధి హామీ జాబ్ కార్డుదారులతో, యోగా సాధనకు వచ్చిన వారినుద్దేశించి ఆయన మాట్లా డారు. నిత్యం తెల్లవారుజామున కాలకృత్యాల అనంతరం యోగా సాధన చేయడం వల్ల శరీరం ఎంతో తేలికగా ఉంటుందన్నారు. యోగాసనాలతో వివిధ భంగిమల్లో శరీరాన్ని ఉంచడం వల్ల స్ప్రిం గ్‌లా మారుతుందని, కండరాలు ఆరోగ్యంగా ఉం టాయన్నారు. ఊబకాయం, పొట్ట ఎక్కువ ఉన్నవారు ఆసనాలతో సన్నగా మారవచ్చన్నారు. డీఆర్‌ఓ టి.సీతారామమూర్తి మాట్లాడుతూ, మం గళవారం ఉపాధి హామీ జాబ్ కార్డుదారులతో జరి గిన యోగా సాధనలో 1,270 మంది పాల్గొన్నట్లు తెలిపారు. వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



యోగా సాధన చేస్తున్న సాధకులు

పాలిటెక్నిక్ కళాశాలలో హెడ్‌ల బదిలీ

- కొత్తవారిని నియమించని ప్రభుత్వం
- విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రుల ఆందోళన

రాజమహేంద్రవరం రూరల్: బొమ్మూరులోని డా.బీఆర్ అంబేడ్కర్ జీఎంఆర్ పాలిటెక్నిక్ కళా శాలలో ముగ్గురు హెడ్‌లను ఒకేసారి బదిలీ చేసి.. వారి స్థానంలో సాంకేతిక విద్యా శాఖాధికారులు ఎవరినీ నియమించలేదు. అంతేకాకుండా ఈ నెలాఖరికు ప్రిన్సిపాల్, జూలై నెలఖారుకు మరో హెడ్ ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ నేప థ్యంలో విద్యార్థుల భవిష్యత్తుపై వారి తల్లిదం డ్రులు ఆందోళన చెందుతున్నారు. ఎస్సీ విద్యా ర్థులు ఉన్నత చదువులు అందించేందుకు 1987లో అప్పటి ప్రభుత్వం బొమ్మూరు గ్రామం లో డా.బీఆర్ అంబేడ్కర్ జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలను స్థాపించింది. అప్పటి నుంచి జీఎం ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుకున్న వేలాది మంది ఉన్నత స్థాయిలో ఉన్నారు. ఏడాదికి 400 మంది విద్యార్థులు చదువుకుంటుంటారు. ఈ ఏడాది ఈసీఈకి ఎన్‌బీఏ గ్రేడ్ వచ్చింది. కంప్యూ టర్, మెకానికల్‌కు సైతం ఎన్‌బీఏ రానుంది. ఇటీ



బొమ్మూరులోని డా.బీఆర్ అంబేద్కర్ జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల

వల జరిగిన బదిలీల్లో కళాశాలలోని కంప్యూటర్ హెడ్ డి.శ్రీనివాస్‌ను ఈతముక్కల పాలిటెక్నిక్ కళాశాలకు, మెకానికల్ హెడ్ జగన్మోహనరావును ఆముదాలవలస పాలిటెక్నిక్ కళాశాల, ఎలక్ట్రా నిక్స్ హెడ్ ఏ.నాగరాజును నర్సీపట్నం పాలిటె క్నిక్ కళాశాలకు బదిలీ చేశారు. వారి స్థానంలో ఎవరినీ నియమించలేదు. అలాగే ఈ నెలాఖ రుకు ప్రిన్సిపాల్ వి.నాగేశ్వరరావు, జూలై నెలఖ రున జనరల్ హెడ్ మురళీకృష్ణ ఉద్యోగ విరమణ చేస్తున్నారు. దీంతో కళాశాలలో హెడ్‌లు ఎవరూ లేకపోతే విద్యార్థుల పరిస్థితి ఏమిటని తల్లిదం డ్రులు మథనపడుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదించాం

జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో ముగ్గురు హెడ్ లను బదిలీ చేసి, వారి స్థానంలో ఎవరినీ నియ మించలేదు. దీనిపై హెడ్‌లు లేకపోవడంతో ఇబ్బం దులను ఉన్నతాధికారులకు నివేదించాం. హెడ్ లను నియమించాలని కోరాం.

– వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్, డా.బీఆర్ అంబేద్కర్ జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల, బొమ్మూరు

పాలిసెట్ కౌన్సెలింగ్ ఎలా..!

బదిలీల ప్రక్రియ అనంతరం సాంకేతిక విద్యా శాఖ పాలిసెట్ కౌన్సెలింగ్ నిర్వహించనుంది. ఈ నేప థ్యంలో సెక్షన్ హెడ్‌ల ఆధ్వర్యంలో జీఎంఆర్ పాలి టెక్నిక్ కళాశాల సహాయ కేంద్రంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. హెడ్‌లను బదిలీ చేసి వారి స్థానంలో ఎవరినీ నియమించకపోవడంతో కౌన్సెలింగ్ ప్రక్రియ ఎలా జరుగుతుందోనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో బది లీపై వెళ్లిన హెడ్‌ల స్థానంలో కొత్తవారిని నియమిం చాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

వీఆర్‌ఏపై స్నేహితుడి దాడి

బిక్కవోలు: కొంకుదురు వీఆర్‌ఏ తాడికొం డ సతీష్‌పై అతడి స్నేహితుడు గణేష్ దౌర్జన్యం చేసినట్టు కేసు నమోదు చేశామని ఎస్సై వాసంశెట్టి రవిచంద్రకుమార్ మంగళ వారం తెలిపారు. ఆయన వివరాల మేరకు, కొంకుదురు గ్రామంలో వీఆర్‌ఏ సతీష్‌కు కొద్దిరోజుల క్రితం గణేష్ పరిచయమ య్యాడు. వారి మధ్య స్నేహం పెరిగింది. ఈ క్రమంలో ఈ నెల ఒకటిన అర్ధరాత్రి సతీష్ ఇంటికి గణేష్ వచ్చాడు. తలుపు తీయమని చెప్పగా, అర్ధరాత్రి కావడంతో అందుకు సతీష్ నిరాకరించాడు. దీంతో కర్ర సాయంతో కిటికీలోంచి గడియ తొల గించి, ఇంటిలోకి వచ్చి సతీష్ పక్కన పడు కున్నాడు, తెల్లవారాక తన చొక్కా జేబులో రూ.6,912 మాయమైనట్టు సతీష్ గమనిం చాడు. దీనిపై గణేష్‌ను అడిగితే, నగదు తీయలేదని చెప్పాడు. ఇదే విషయమై ఆది వారం వీరి మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో సతీష్‌ను గణేష్ గట్టిగా కొట్టగా, గాయపడిన సతీష్‌ను అతడి బంధువులు అనపర్తి సీహెచ్‌సీలో చేర్పించారు. ఆస్పత్రి సమాచారం మేరకు కేసు నమోదు చేసి నట్టు ఎస్సై తెలిపారు.